


ఆ రోజు సెలవుదినం కావడంతో, తీరిగ్గా కూర్చొని దినపత్రికని అంగుళం కూడా వదలకుండా చూస్తున్నాను.

ఇంతలో నా మిత్రుడు వచ్చాడు. వచ్చీ రాగానే, "ఏం వార్త అది, అంత సీరియస్‌గా చదువుతున్నారు?" అని అడిగాడు. అతడు నన్ను 'పంతులు' గారనే సంబోధిస్తాడు.

నేను అతని ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా, "ఏమోయ్, ఇన్ని రోజులూ ఏమయ్యావ్? చాలా రోజుల తర్వాత గుర్తొచ్చానే?" అని కొంచెం వెటకారంగానే అన్నాను.

అతను దానినేమీ పట్టించుకోకుండా, "పండక్కి బట్టలు తీసుకున్నా వా? ఊరికి వెళుతున్నావా? ఎప్పుడు వెళుతున్నావ్?" ఇలా నా సమాధానం కోసం ఎదురుచూడకుండా ప్రశ్నె వెనుక ప్రశ్న వేస్తు న్నాడు.

# పండగ

- వి. జయప్రకాశ్

అతని ప్రశ్నల వర్షం ఆగిన తర్వాత, "లేదోయ్. ఊరికి వెళ్లడం లేదు. బట్టలు కూడా తీసుకోలేదు" అన్నాను.

"అదేం, డబ్బు లేదా? ఏమైనా ఇవ్వమంటావా?" అని తన సహజ గంభీరమైన గొంతుకతో ప్రేమగా అడిగాడు.

"అదేం లేదు. ఎందుకో పండగంటే ఇంతకు ముందులాగా ఆసక్తి కలగటం లేదు" అని ఏదో వైరాగ్యభావంతో అన్నట్టుగా అన్నాను.

అతను నా వైపు అదోలా కొత్తగా చూశాడు. కారణం నాకు తెలియందేం కాదు. ఇలాంటి ఎన్నో పండగలను మేం ఎంతో బాగా ఎంజాయ్ చేశాం. కానీ, ఇప్పుడిలా అనేసరికి, అతని మనసుకు రుచించినట్టు లేదు. కొద్దిసేపటి తర్వాత ఇక మాట్లాడేది లేదన్నట్టు, అతను బయలుదేరడానికి లేచాడు.

"భోజనం చేసి వెళుదువులే" అన్నాను.

"లేదు కొంచెం పని వుం"దని అతను నిలవకుండా వెళ్లిపోయాడు. అతను వెళ్లిపోయిన తర్వాత పండగల గురించి ఆలోచిస్తూ నా చిన్ననాటి జ్ఞాపకాల దొంతరలోకి వెళ్లిపోయాను.

మా వూరు పాలమూరు జిల్లాలో ఒక మూలకు విసిరేసినట్టుగా, అంటరానిదానిలా, ఇతరులతో కలవడానికి ఇష్టపడనిదానిలా అంద రిలో వున్నా, దూరంగా వున్నట్టుగా వుంటుంది. కృష్ణానది మాకు కూతవేటు దూరంలోనే వున్నా దాని నుంచి ప్రయోజనం మాత్రం శూన్యమనే చెప్పాలి.

ఒకనాటి వేకువ జాము, బహుశా తొలికోడి కూసి వుంటుంది.

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం-**
**ఎ.ఐ.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో**
**సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

"టప్... టప్... టప్... టప్... టప్... టప్..." అనే శబ్దం లయ తప్పకుండా వస్తూంది. పాటకు సంగీతంలా, గాజుల ధ్వని ఆ శబ్దాన్ని అనుసరిస్తూ వచ్చి, మగతగా నిద్రపోతున్న నా చెవుల్ని తాకీ తాకనట్టు తాకి, ఉల్లాసాన్ని కలిగిస్తూంది. బయట ఎలాంటి అలికిడి లేకపోవడంతో, శబ్దం మరింత స్పష్టంగా వినిపిస్తోంది.

అది జొన్నరొట్టెలు చేస్తున్నప్పుడు వచ్చే శబ్దం. ఉదయాన్నే పొలానికి వెళ్లినప్పుడు వచ్చే స్వచ్ఛమైన చల్లని పైరుగాలిలా, సంగీతంలా చెవులకు ఇంపు కలిగించే ఆ శబ్దాన్ని వినడం, నాకెంతో ఇష్టం. రొట్టెలు చేస్తున్నప్పుడు గాజులు పైకీ, కిందికీ కదలకుండా బట్ట కట్టుకుంటారు. మా అమ్మ అలాంటి బట్టనేం కట్టుకోదు. అందుకే రొట్టెల శబ్దానికి సంగీతత్వాన్ని కలిగించే గాజుల ధ్వని జత కలుస్తుంది.

తెల్లారితే పొలంలో వేరుసెనగవిత్తులు విత్తాలి. మాది దిగువ మధ్య తరగతి కుటుంబం. పిల్లలతో సహా ఇంటిల్లిపాదీ పొలంలో పని చేయాల్సిందే. అలా చేయడం వలన ఎక్కువ మంది వ్యవసాయం కూలీల అవసరం వుండదు. డబ్బులేమికి అది కొంత ఉపకరి స్తుంది.

తెల్లారితే దసరా పండగ. కులం-వర్గం, పేద-ధనికభేదాల్లేకుండా ఊరంత పండగ చేసుకుంటుంది, కాని మేం మాత్రం ఊరికి దూరంగా మా పొలంలో వుంటాం.

మా అమ్మ నిన్ననే చెప్పింది "రేపు ఇత్తనాలు ఏయా"లని.

"పోయిన సంవత్సరం కూడా పండగ రోజే కదా మనం విత్తనాలు వేశాం? ఈ సారి కూడా పండగ రోజే వేయాలా?" అన్నాను దీనంగా, పండగరోజన్నా ఇంటి దగ్గర వుండనీయవా అన్నట్లుగా. ఎందుకంటే నేను బడికి పోతున్నా, ఉదయం, సాయంత్రం పొలంలో పని చేయాల్సి వచ్చేది. పని ఎక్కువున్న రోజు, బడికి బదులు పొలా నికే పోవాల్సివచ్చేది. ఈ రోజు ఇంటి దగ్గర వుంటే తోటి పిల్లలతో ఆడుకోవచ్చనే ఆశ.

"ఇయాల ఇత్తనాలు ఏసి రేపు ఇంటి కాడ వుందువులే. ఇయాల ఏయకుంటే భూమి తడారిపోతుంది" అన్నది, నీవు రాక తప్పదన్నట్లు.

నిజమే. మావన్నీ వర్షాధారపు పంటలు. వర్షం వచ్చినప్పుడు విత్తనా లు వేయాలి. అదీ తడి ఎక్కువ, తక్కువ కాకుండా సరిపోయినంతగా వున్నప్పుడే వేయాలి.

ఇప్పుడు మాకూ అదే జరిగింది. మేం విత్తనాలు వేయడానికి సరిపోయిన తడి, పండగ రోజే వుంటుంది. ఒక రోజు ముందు తడి ఎక్కువవుతుంది. ఒక రోజు తర్వాత తడి సరిపోదు. ఈ విషయా లన్నీ మా అమ్మ దగ్గర కూర్చోబెట్టుకొని సవివరంగా చెప్పింది.

"పొద్దునే చాయి చేస్త, నీవు, నీ నాయిన పొద్దుగాల లేసి ఇంత చాయి తాగి, ఇద్దరు కూలోలను తోలుకొని పొలానికి పోయి విత్తనాలు ఏస్తుండండి, నేను తిననికే రవ్వలడ్డు చేసుకోని వస్తా" అని ఆశ పెట్టింది మా అమ్మ.

నేను "అట్లేలే. కాని లడ్డూల్లో కొంచెం నెయ్యి ఎక్కువేసి కట్టు" అని చెప్పాను.

అవన్నీ చేయడం కోసమేనేమో, మా అమ్మ ఇంత పొద్దున్నే లేచి వంట మొదలు పెట్టింది. తెల్లారినాక లేస్తే ఇంత వంట అయ్యేసరికి ఏ పది-పదకొండో అవుతుంది.

శబ్దం ఆగిపోయింది. అంటే రొట్టెలు చేయడం అయిపోయినట్టుం ది. మా అమ్మ నా వైపే వస్తూంది.

"లేవు నాయినా, తెల్లారుకొచ్చింది. లేచి ముఖం కడుకోరా. చాయి కూడా చేసినా, లేవరా" అని మొదట కొంచెం బతిమాలినట్టుగా, తర్వాత కొంచెం కటువుగా చెప్పింది.

ఆమె మాటలకు భయపడి కాకపోయినా, ఇక తప్పదన్నట్టుగా లేశాను. గబగబ మొఖం కడుక్కొని చాయి తాగి మా నాయనెంట పొలం దగ్గరికి బయలుదేరాను.

బయట కొంచెం వెలుతురున్నా ఇంకా పూర్తిగా తెల్లారలేదు. దారిలో ఎలాంటి చడీచప్పుడు లేదు. కీచురాళ్ల శబ్దం మాత్రం వినిపిస్తోంది. మేం పొలానికి వెళ్తూ ఆ రోజు మా దగ్గరికొచ్చే కూలీలను నిద్ర లేపి వెళ్లాం.

అప్పుడప్పుడే చలి కాలం మొదలవుతున్న సూచనగా, చల్లగాలి బాగా వీస్తోంది. నేను ఆ చలికి వణకడాన్ని చూసి తలకు రుమాలు చుట్టుకొమ్మని తువాల ఇచ్చాడు నాయన. దాంతో చలి తీవ్రత కొంచెం తగ్గినట్టనిపించింది.

మేం పొలం దగ్గరకు వెళ్లి విత్తనాలు, ఎరువు సిద్ధం చేసుకునేటప్పటికి కూలివాళ్లు వచ్చారు. మా నాయన నాగలి పట్టి దున్నుతుంటే ఒకావిడ ఆ సాలులో విత్తనాలు వేస్తోంది. మరొకావిడ ఎరువు వేస్తోంది. నేను వాళ్లకి అయిపోయే కొద్దీ విత్తనాలు, ఎరువు అందిస్తు న్నాను.

సూర్యోదయం అయిన కాసేపటికి, ఎద్దుల జతతో కూలివాడు. ఆ వెనకే తలపైన బుట్ట పెట్టుకొని మా అమ్మ వచ్చారు.

మా అమ్మ వచ్చి బుట్ట దించగానే, నేను వెళ్లి మూడు లడ్లు తీసుకొని తినేశాను. విత్తనాలు వేయడం ఆపి అందరూ వచ్చారు. వాళ్లందరికీ అమ్మ లడ్లు ఇచ్చింది. లడ్డు తిని, నీళ్లు తాగి వెళ్లారు, విత్తనాలు వేయడానికి,

ఈ సారి రెండు నాగళ్లు, ఒక నాగలికి కూలివాడు, మరో నాగలికి అమ్మ విత్తనాలు, నేను ఎరువ వేస్తున్నాం. మధ్యలో భోజనం చేసి, మళ్లీ మొదలుపెట్టాం విత్తనాలు వేయడం. ఎండ

శరీరాన్ని చురచుర కాలుస్తూంది. నాకది అలవాటే కనక, ఎంత చురచురలాడినా సూర్యుడే నా ముందు ఓడిపోయాడు.

కన్నీటితో చెక్కిళ్లు తడిసి చిన్ననాటి జ్ఞాపకాలకు తెర పడింది. ఈ రోజుల్లో పండగల కోసం వందలు, వేలు ఖర్చు చేస్తున్నాం. అయినా మనసు తృప్తి పడటం లేదు. గాలినైనా తృప్తిగా పీల్చలేక పోతున్నాం. ఆ రోజుల్లో ఏమీ లేకపోయినా, చేసే పనిలోనే పండగ ఆనందాన్ని నింపుకొనేవాళ్లం. మనసుకూ, శరీరానికీ బ్రహ్మానందాన్ని కలిగించేది. ఏమైనా ఆ రోజుల్లో జరుపుకున్న ఆ పండగలే నిజమైన పండగలు!

మధ్యలో నాయిన నాగలి ఆపి నీళ్లు తాగడానికి వెళ్లాడు. నేను ఎరువు డబ్బా మా అమ్మకిచ్చి, నాగలి పట్టి ఎడ్లను తోలాను. నాగలి సాగు ఈ చివర నుంచి ఆ చివరకు నాగుపాము నడకలా వంకరటింకర గా వచ్చింది.

అది చూసి ఓ కూలామె, "నీ కొడుకు చేతి కొస్తున్నాడు. ఇగ తండ్రి రెక్క కింద ఆసరయితడమ్మా. పిల్లగాడు పనిల మంచి హుషా రున్నడు" అన్నది.

ఆమెకు చదువు గురించి తెలియదు కాబట్టి, పని గురించే మాట్లాడింది. ఆమె అన్నది నాకు పూర్తిగా అర్థం కాకపోయినా అర్థం అయినట్టే నవ్వాను.


నేను దున్నిన సాలు చూసి, కూలామె మాటలు విన్న మా అమ్మ, మనసులోనే నవ్వుకొని ఆనందపడింది. ఆ ఆనందపరవశరేఖ అమ్మ ముఖంలో కన్పించింది నాకు.

పైకి మాత్రం, "ఏం ఆసరా వస్తడు తీయమ్మా! వాళ్లు చదువుకొని బాగు పడ్తే అంతే చాలు. మాకేం పెట్టకపోయినా సరే" అని అన్నది.

మా అమ్మ నన్ను రోజూ చదువుకోవడానికి తెల్లవారు జామునే నిద్ర లేపుతుంది. కాని పనికి ఇచ్చినంత ప్రాధాన్యం చదువుకు ఇచ్చి నట్టు నాకు ఏ నాడూ అనిపించలేదు. కాని ఈ రోజు ఆమె అన్న మాటల ద్వారా తెలుసుకున్నాను, ఆమె చదువుకు ఎంత విలువ ఇస్తుందో, నా భవిష్యత్తుపై ఎంత ఆశ పెట్టుకుందో!

సాయంత్రం పొద్దుగూకే వేళకు విత్తనాలు వేయడం అయి పోయింది.

సూర్యుడు ఎర్రగా, గుండ్రంగా కనిపిస్తున్నాడు. ఆ ఎర్రటి సూర్యుణ్ని చూసి ఆంజనేయుడు మామిడిపండనుకొని తినడానికి వెళ్తే మూతి కాలిందని, అందుకే ఆయన మూతి ఎర్రగా వుంటుందని బడిలో మా తెలుగు మాస్టారు ఇటీవలనే చెప్పిన విషయం గుర్తొచ్చి నవ్వుకున్నాను.




మా అమ్మ బుట్టలో అన్నీ సర్దుకుంది. చీకటి పడుతుండడంతో ఆకాశంలో వరసలు వరసలుగా ఎగురుతూ రంగురంగుల పక్షులు తమ గూళ్ల వైపు వెళుతున్నాయి. మేమూ మా ఇంటికి బయలు దేరాం.

ఊర్లో అందరూ ఇంటి దరవాజలు ముద్దబంతి పూలతో అలంకరించారు. ఆకుపచ్చ మామిడాకులు, పసుపు పచ్చ ముద్ద బంతులు ఇండ్లకు కొత్త శోభను కలిగిస్తున్నాయి. అందరూ కొత్త బట్టలు వేసుకున్నారు. సరదాగా వున్నారు.

ఇంటికి వచ్చిన తర్వాత తోటివారితో కలిసి ఆడుకోవాలన్న ఆసక్తి తగ్గిపోయింది. కొంచెం అలసినట్టున్నాను, అలాగే అరుగు మీద కూర్చున్నాను. కూర్చోవడంతో కొంచెం హాయిగా అనిపించింది.

నాకు పండగ బట్టల్లేవు. లడ్లు తప్ప పిండి వంటలు లేవు. అందరిలా కాకుండా మేమెందుకు భిన్నంగా వున్నాం? కారణం ఏమిటి? ఇలా సాగిపోతున్నాయి ఆలోచనలు. ప్రధానమైన కారణం తెలుసు డబ్బుని.

మాకు పండగంటే-రోజు కంటే ఎక్కువ సేపు, కొంచెం హుషారుగా పొలంలో పని చేయడమే. ఎడ్లని రోజు కంటే కొంచెం ఎక్కువ సేపు మేపి, చెరువులో కొబ్బరి పీచుతో వాటి ఒళ్లు రుద్ది రుద్ది కడగటం, ఇంటికి వచ్చిన తర్వాత వాటి కొమ్ములకు నూనె రాసి ఎండలో అవి మెరుస్తుంటే ఆనందపడటం, సాయంకాలం పొద్దుగూకే వేళ దేవాల యానికి వెళ్లడం. ఇలా పండగ అనిర్వచనీయమైన ఆనందాన్ని కలిగించేది.

ఇలా ఊహల్లో విహరిస్తుండగా, మా నాయన నా దగ్గరకు వచ్చాడు. ఎన్నడూ లేనిది కొత్తగా నా చేతిలో రెండు చిన్న బిస్కెట్లు పెట్టి కళ్లలోకి చూస్తూ, "తీసుకోరా" అంటూ ఇంట్లోకి వెళ్లాడు. ఆ చూపులు నేను ఇంత కన్నా ఏమీ ఇవ్వలేను అన్నట్టుగా వున్నాయి. అవి ఆయన స్తోమతను, నాపై ప్రేమను తెలియజేస్తున్నాయి.

నాన్న మనసును అర్థం చేసుకున్నాను అన్నదానికి సూచనగా, నా మనసు తన సహజసిద్ధ ఉద్వేగాన్ని కన్నీటి బిందువులను రాల్చడం ద్వారా తెలియజేసింది.

కన్నీటితో చెక్కిళ్లు తడిసి చిన్ననాటి జ్ఞాపకాలకు తెర పడింది.

ఈ రోజుల్లో పండగల కోసం వందలు, వేలు ఖర్చు చేస్తున్నాం. అయినా మనసు తృప్తి పడటం లేదు. గాలినైనా తృప్తిగా పీల్చలేక పోతున్నాం. ఆ రోజుల్లో ఏమీ లేకపోయినా, చేసే పనిలోనే పండగ ఆనందాన్ని నింపుకొనేవాళ్లం. మనసుకూ, శరీరానికీ బ్రహ్మానందాన్ని కలిగించేది. ఏమైనా ఆ రోజుల్లో జరుపుకున్న ఆ పండగలే నిజమైన పండగలు!